


[ఇవాళ పంపిన రచన మళ్లా మర్నాడే సూర్యోదయం కాకముందే, తిరిగి చక్కా వచ్చేస్తుంటే ఆ రచయిత మట్టుకు ఏం చేస్తాడు? పేరు మార్చుకున్నాడు- ఓ నాజూకైన ఆడపేరుతో రచనలు పంపించసాగాడు- కొన్ని ప్రకటింపబడ్డాయికూడా- అలా సక్రమంగా వెళ్లిపోతే బాగానే ఉండిపోను- కాని కథ అడ్డం తిరిగింది- ఆ రచయిత నిజంగా ఆడదై పోయాడు- ఇదీ ఈ కథావృత్తాంతం- —సం. ఆ.]

★

విశాఖపట్నం హార్బర్లో రామ్మూర్తీ వాళ్ళూ నన్ను కలుసుకున్నారు బర్మా, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, జపాన్, న్యూచైనాలలోని అభ్యుదయ రచనాశక్తిని పరిశీలించడానికి ఆంధ్రపత్రికా రచయితల సంఘం తరపున రెండుసంవత్సరాలు పర్యటనచేసి తిరిగి వొచ్చాను.

ఆ దేశాలనించి ఎప్పటి వార్తల్ని అప్పటికి అందిస్తున్నా నా నోటినించే అక్కడి విశేషాలు విని ఆనందించడానికి నా మిత్రులు కుతూహలపడుతున్నట్టు తోచింది నాకు వాళ్ళ మాటల్నిబట్టి.

నేను ఈ కాలంలో తయారుచేసిన పరిశీలనా పాఠాల్ని వాళ్ళకిచ్చి సంతోషపెట్టాను. అక్కడి ప్రజలు భారతదేశపు సాహిత్యంమీద ఎంత గౌరవం చూపేదీ, మన రచయితల ఏయేరచనలు వాళ్ళ భాషల్లోకి అనువదింపబడినదీ, మన పురాతన అమూల్య గ్రంథాల్ని వాళ్ళే విధంగా గౌరవించేదీ అంతా చెప్పాను వాళ్ళకి.

రామ్మూర్తి తన యింటికి భోజనానికి ఆహ్వానించాడు నన్ను. తెలుగు అన్నం తిని చాలారోజులైన మూలాన వెంటనే అంగీకరించాను. మిత్రులందరిదగ్గర శలవుతీసుకుని, రామ్మూర్తి, నేనూ, వాళ్ళింటికి బయలుదేరాం.

“కామేశ్వరి కథ” “విన్నావా?” అన్నాడు రామ్మూర్తి, భోజనాలై, విశ్రాంతికి కూచున్నప్పుడు,

రామ్మూర్తి రచయిత కాడు, కాని మాకందరికీ విలువైన విమర్శకుడు, అతనికి రాయడం చాతకాదు కాని రాస్తే: “ఏ విమర్శకుడికీ లొంగని గ్రంథాన్ని రాయగలన”నే ధైర్యం అతనిది. అందుకనే “చెప్పు వింటాను” అన్నాను, సావకాశంగా కూచుని.

★ శౌంరి కృష్ణమూర్తి ★

అతను చెప్పసాగాడు:

"నువ్వు నా క్లాస్‌మేట్ సుశీల నెరుగుదువు కదూ? ఇక్కడ కింగ్ జార్జిహాస్పటల్‌లో లేడీ డాక్టరుగా పనిచేస్తోంది. అవిడొకసారి ఒకనాడు సాయంత్రం రోజూకుంటూ మా యింటికి వొచ్చింది. నేను నీదగ్గరినించి తిరిగవచ్చినించి వొచ్చిన ఉత్తరం డాబామీద కూచుని చదువుతున్నాను. ఎదురుగా విశాలమైన సముద్రం, దాని కెరటాల సంగీతం, నీరెండలూ, నీ ఉత్సాహకరమైన ఉత్తరం, అన్నీ నను స్వప్నంలోనివాడిలా చేశాయి. ఆవిడ పిలుపు నన్ను మేల్కొల్పింది.

"రామ్మూర్తిగారూ! ఇవాళ మా హాస్పిటల్‌కి సంతైనకేసు వొచ్చింది. దాన్ని ట్రీట్ చేసే అవకాశం నాకు లభించింది. అది మీకు చెప్పేలోపల మీదగ్గర్నించి ఒక సహాయం నాకు కావాలి. ఆ వాగ్దానం ఇయ్యాలి. మీలాంటి విశాలమనస్కులూ, సంస్కారులూ మేధావంతులూ, నాకు స్నేహితులైనందుకు నేనెప్పుడూ గర్వపడుతూనే ఉన్నాను. ఆ మీమీది గౌరవాన్ని మీరు రెట్టింపు చెయ్యగల అవకాశం వొచ్చింది యివ్వాడు. సహాయం చేస్తానని వాగ్దానమియ్యాలి?" అంది.

"నాకు ఓ క్షణం పాలుపోలేదు. సుశీల తివాసీ మీద కూచునే నాసమాధానానికి ఎదురుచూస్తోంది.

"ఎలాంటి సహాయం అన్నాను.

"స్త్రీ జాతిమీద మీకుండే అభిమానాన్ని చాటుకునే అవకాశం కల సహాయం" అంది నాకేసి ఎంతో ఆశతో చూస్తూ.

"సుశీలని చిన్నప్పటిన్నించి ఎరుగుదును. సాధారణంగా నాదగ్గర్నించి ఒక కప్పుకాఫీ అయినా స్వీకరించదు. అలాంటిది ఈ వేళ ఇంత ప్రాధేయపూర్వకంగా ఎందుకు అర్థించాలి? ఆ విడచేసే కేసుకీ, ఈ సహాయానికే సమ్మంధం ఏమిటి? ఒక నిమిషం ఆలోచించాను. ఆవిడ ద్రోహం తలపెట్టేమనిషికాదు

"అలాగే చేస్తాను. కాని ఏమిటి విశేషం?" అన్నాను.

"ఒక అందమైన వ్యక్తి 20, 22 ఏళ్ళ వయస్సులోని వాడు మా హాస్పటల్లో చేరాడు. అతన్ని నీతల్లి కంటో అంత అందమైన, సున్నితమైన పురుషుడ్ని నేనింతవరకూ చూళ్ళేదు. విచారం ఏమిటంటే అతను ఓ వారంరోజుల్లో స్త్రీగా మారిపోతాడు. అతని ముందర మేమందరం తీసికట్టు. ఈ వేళ అతనికి పెద్ద ఆపరేషన్ చేసి ఇప్పుడే వొచ్చాను!"

"ఒకసారి నిట్టూర్చింది. ఆశతో శూన్యంలోకి చూస్తోంది, నా దగ్గరనించి సమాధానాన్ని ఆశిస్తూ. కాని నా పని అగమ్యం అయింది. ఏం చెప్పడానికీ ఏం తోచలేదు, ఇదా ఆవిడ కోరే సహాయం? ఇందుకేనా ఇంతకాలం నేను అవివాహితుడిగా బతికింది? ఎవో ఆలోచనలు నా మెదడుకి పని కల్పించాయి.

"అతన్ని—కాదు, ఆవిడ్ని మీరు వివాహం చేసుకోవాల్సి వుంటుంది" మెల్లగా సుశీల అంది.

"నాకు తెల్పింది, అయినా రేపు మీతో హాస్పటల్‌కి వొస్తానుగా" అన్నాను.

"మర్నాడు పదిగంటలకి హాస్పిటల్‌కి వెళ్ళాను. సుశీల తెల్లని దుస్తుల్ని వేసుకుని తనగదిలో ఎదురు చూస్తోంది. తర్వాత ఇద్దరు పక్కగదిలోకి వెళ్ళాం.

[illegible]

ముఖం ...నా స్త్రీ లక్షణాలే మొహంలో న్నా తత్వం. తల వెంట్రుకల పిదా తిను రెప్పల పొడుగ్తత్వం, పెద్ద వేళ్ళు, ఎర్రని పెదిమలూ ఎవరు మరు కూడా ప్రేమించేలా ఉన్నాయి. కాని ప్రకృతిలో జరిగే ఊహాతీతమైన మార్పుల్ని చూస్తే నాకు విచారం, ఆశ్చర్యం. ఆందోళన, జాలీ కలిగాయి"

"ఇదేదో వింత సంగతై వుండాలి?" దీనికి మన స్త్రీత్వ పరిణామంగాని, మానసిక కారణాలు గాని ఉండాలి. చివరికేమైంది" అన్నాను.

"మీరే వింటుగా ని వుండండి" అని లేస్తూ అన్నాడు.

లోపలినించి అతనిభార్య వొచ్చింది. ఒక పళ్ళెంలో తాంబూలం పట్టుకుని ఆమెనిచూడగానే నాకు ఆశ్చర్యం, సంభ్రమం కలిగింది. నిజంగా రామమూర్తి వర్ణనకి సరిపోయింది. భోజనం చేసి నప్పుడు చూసి నా పూర్వపు వృత్తాంతాన్ని పసిగట్ట లేనంత మార్పు కలిగింది అందంగా, నన్నగా పొడుగాటి జుట్టూ. సంపెంగ పువ్వు ముక్కూ. అతను కట్టుకథ చెప్పడం లేదుకద !

చల్లని సముద్రపుగాలి వీచింది. తెల్లని చంద్ర కిరణాలు వరండాపైదపడి మా మీదకి ప్రతిఫలి స్తున్నాయి. దూరంనించి సముద్రం హోరుగా ... భూదేవి గురక పెడుతున్న ధ్వని చేస్తోంది.

"ఈమె ఆ కామేశ్వరి" అన్నాడు రామమూర్తి.

"అబద్ధం" అన్నాను అప్రయత్నంగా.

"లేదు, కామేశ్వరి నీ కథ ఆయనకి తెల్పు మనికి పరమ మిత్రుడు" అన్నాడు రామమూర్తి.

కామేశ్వరి ఎదురుగావున్న కుర్చీలో కూచుంది. మొహం సిగ్గుకి ... అనే బాధ ...రంపు ఉంది ... అన్నాను

"ప్రపంచంలో ప్రకృతిరీత్యా ఎన్ని సంఘట నలు జరుగుతుంటాయి దానికి మనం సిగ్గుపడ వల్సిందిగాని లేదు. స్త్రీగా పుట్టినందుకు విచారించే స్త్రీలూ, స్త్రీగా పుట్టకుండా విచారించే మనుషులూ కూడా వున్నారు. అలానా పుట్టుకలోనే అట్లా పుడితే సిగ్గుపడతామా? నా స్నేహితు డొకడు పదోయేట స్ఫోటకం తగిలి ఒకకాలు గుడ్డి అయ్యా రయ్యాడు, అందుపిల్ల అతనుసిగ్గుపడితే ఏం లాభం? అవసరం లేదుకూడ"

రామమూర్తి కామేశ్వరి పక్కకి వెళ్ళి కూచు న్నాడు. ఆవిడ కళ్ళనించి నీళ్ళు తిరిగి వక్షంమీద పడుతోంటే కొంచెంగ వొగర్చసాగింది

"కష్టాన్ని రేపేనా?"

"లేదు"

"మరి మాట్లాడవేం? అబెంగ ఎందుకూ? కొంచెంఆలస్యంగా పుట్టావేమోకో! అయినా నువ్వు గర్వించవల్సిందే ఎక్కువగా ఉంది ఎందుకంటే రెండురకాల జీవితాన్ని చవిచూశావు—విష్ణు మూర్తి మోహిని అయినట్టు"

చిరునవ్వు నవ్వుతూ ఆమె కన్నీళ్ళు తుడి చాడు కామేశ్వరి నాకేసి చూసింది. ఒక క్షణం నా మనస్సు భారమైన సానుభూతితో కూడు కున్నట్టు కన్పడింది. ...తను అనసాగింది.

"నా మీలా ఒక జన్మలెస్తునే ఏవి వీరు జీవితంలో ముదటపోగా జన్మలజంలోగాని కథలు రాయండంవో గాని జయింపోందివుంటారు, కాని నా విషయంలో అల్లా జరగలేదు అందుకే, నా జీవితంలో మార్పు ఇలా వొచ్చింది"

ఇక్కడ కొంచెం ఆగి గొంతు సవరించు కుంది నేను ఆశ్చర్యంగా వినసాగాను రామ్మూర్తి ఆమెను దగ్గరగా తీసుకుని కూచున్నాడు సన్నని గొంతు, గొంతులోని మార్దవం, మార్దవాన్ని మించిన మృదుత్వం, మృదువైన నయం నన్ను చకితుడ్ని చేశాయి.

"నా పూర్తిపేరులో "డి. కామేశ్వర్రావు" అని ప్రచురణకోసం ఎన్ని కథలు పంపినా ఎందు కనో ప్రచురణ కాలేదు నామిత్రులు మాత్రం "చాలాబాగున్నాయి" అనేవారు.

"అవునా? అలాంటప్పుడు నేను నాకథలు ప్రచురణ కావడానికి వేరేమార్గం అవలంభింప వల్సొచ్చింది. నాకు పేరుతెచ్చుకోవాలని ఆశ కాదు, నా అక్షరాల్ని అచ్చులో చూద్దామనీ కాదు నా భావా అని ప్రచారం చేద్దామని అంతే.

"అందుకనే "కామేశ్వరిదేవి" అనే పేరుతో కథలు ప్రచురణ చెయ్యసాగారు. సంపాదకులు మనకి తక్కువ- ఆడ జర్నలిస్టులున్నమూలా న్నేమో—ఆ పేరుతో కథలువాస్తే త్వరగా ప్రచు రించేవారు. అదే మంచిమార్గంగానే తోచింది. సంపాదకుల్ని బాగా మోసగించ వొచ్చను కున్నాను

"మీరెప్పుడన్నా గుర్తించారో లేదోగాని. మగ రచయితలు ఆడవాళ్ళపేర్లతో రాసేటప్పుడు ఆ భావాన్ని పూర్తిగా తీసుకుపోలేరు. అందులో నెరేటివ్ స్టోరీస్ ('నేను' అని కథలు చెప్పేట ప్పుడు) మగవాడిగానే భావించుకుని రాస్తూ తప్పువర్ణనలు చేస్తుంటారు, అయినా ఆలా తప్పు ల్తోనే అచ్చయ్యే కథల్ని మన పత్రికల్లో చాలా చూపగలను.

"ఆ తప్పు చెయ్యకుండా ఉండడానికి నేను నన్ను స్త్రీగానే భావించుకుని తక్కిన పాత్రల్ని వర్ణించడం నా భావాలు స్త్రీ భావంగానే ప్రకటిం చడం చెయ్యవల్సి వొచ్చేది. అందులో సెక్సు కథల పత్రికల సంఖ్య పెరిగాక నారచనలు అమిత మయ్యాయి.

"నేను స్త్రీ నైనట్టు నన్ను నామిత్రులుగాని. భర్తగాని ప్రేమిస్తున్నట్టు, వాళ్ళని నేను ప్రేమిస్తు న్నట్టూ, మా కామచర్యలూ, అప్పుడు నాహృద యంలో కలిగే ఆనందపు వర్ణనలా యిలా స్త్రీ మనస్తత్వపు ఊహాలకి బానిసనై చివరికి ఇలా శారీరకపు మార్పుకి కూడా బలిఅయ్యాను"

కామేశ్వరి నిట్టూర్చింది

"నాకెప్పుడు ఎవరైనా స్త్రీ జర్నలిస్టుని పెళ్ళి చేసుకోవాలని వుండేది. ఆంధ్రదేశంలో ఆలాంటి సమర్థమైన స్త్రీ జర్నలిస్టులు లేరు అందుకనే దేవుడు నీలో ఈ పరిణామాన్ని కల్పించాడు" అని నవ్వుతూ రామ్మూర్తి కామేశ్వరి బుగ్గమీద గోటితో మీటాడు కామేశ్వరి ప్రణయకోపంతో చూస్తూ, చూపులో, నా అస్థిత్వాన్ని గుర్తు చేసింది.

* * *

"ఇదే కామేశ్వరి కథ" అన్నాను రాసిన కథని వినిపిస్తూ "మీరు చెప్పిందంతా రాయగలిగానో లేదోగాని. సాధ్యమైనంత వరకూ మీ మాటల్లోనే పెట్టడానికి ప్రయత్నించాను"

రామ్మూర్తి చిరునవ్వు నవ్వుతో అన్నాడు "ఆంధ్ర దేశానికి ఓ వింత పాత్రని సమర్పించి నందుకు నీపేరూ, కామేశ్వరి పేరూ కూడా దేశంలో స్థిరస్థాయిగా వుంటాయి- ఇక ముందైనా ఎవరూ పురుషులు స్త్రీల పేర్లతో కథలు రాయ కుండురుగాక" అన్నాడు రామ్మూర్తి.